# దేవుడు మనలను ప్రోత్సహించువాడు

**స్తుతి ----** దేవుడు ఏమైయున్నాడోదానిని బట్టి, దేవుని యొక్క గుణగణాలను బట్టి, ఆయన నామమును బట్టి, ఆయన స్వభావమును బట్టి ఆయనను స్తుతించుదాము.

**దేవుని గుణగణాలు ----** దేవుడు మనలను ప్రోత్సహించువాడు.

**నిర్వచనము ----** దేవుడు మనలను ఉద్ధరించువాడు, ఉత్తేజింపజేసి స్ఫూర్తినిచ్చువాడు.

**లేఖన భాగము ----** కీర్తనలు 10:17-18, కీర్తనలు 18:16-19, రోమా 15:4-6, 2 కోరింథీయులకు 13:11,14

**పాపములు ఒప్పుకొనుట ----** మౌనముగా దేవుని యెదుట మన పాపములను ఒప్పుకుందాము. మనము మన పాపములను ఒప్పుకొనినయెడల ఆయన నమ్మదగినవాడును, నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతి నుండి మనలను పవిత్రులనుగా చేయును. I యోహాను 1:9 (NASB)

**కృతజ్ఞతలు చెల్లించుట ----** దేవుడు చేసిన ప్రతి కార్యములకు ఆయనకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుదాము. ప్రతి విషయమునందు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుడి. ఈలాగు చేయుట యేసు క్రీస్తునందు మీ విషయములో దేవుని చిత్తము. I థెస్సలొనీకయులు 5:16

**మధ్యవర్తిత్వము ----** ఇతరుల తరుపున ప్రార్థించుటకు దేవుని వద్దకు వద్దాము.

**మన స్వంత పిల్లల కొరకు ----** ఒక్కొక్క తల్లి ఒక్క బిడ్డ కొరకు ప్రార్థించాలి. మొదట దేవుని వాక్యాన్ని పెట్టి ప్రార్థించాలి. ఆ తర్వాత వారియొక్క ప్రత్యేకమైన ప్రార్థనావసరత కొరకు ప్రార్థించాలి.

**లేఖన భాగము ---** ప్రభువా__________ప్రార్థించినప్పుడు, అతనికి/ఆమెకు ఉత్తరమిచ్చి, అతనికి/ఆమెకు అవసరమైన బలాన్ని దయచేసి, అతనిని/ఆమెను ధైర్యపరచుము (కీర్తనలు 138:3)

- మొదటి తల్లి ఎంపిక చేసిన బిడ్డ యొక్క ముఖ్యమైన ప్రార్థనావసరత
- రెండవ తల్లి ఎంపిక చేసిన బిడ్డ యొక్క ముఖ్యమైన ప్రార్థనావసరత
- మూడవ తల్లి ఎంపిక చేసిన బిడ్డ యొక్క ముఖ్యమైన ప్రార్థనావసరత

**ఉపాధ్యాయులు / పాఠశాల సిబ్బంది**

ఈ క్రింది వాక్యమును బిడ్డల కొరకు పెట్టి ప్రార్థించండి.

**లేఖన భాగము** ________చీకటిలో నుండి వెలుగులోనికి సాతాను అధికారము నుండి దేవుని వైపునకు తిరిగి, నీ యందలి విశ్వాసముచేత, పాపక్షమాపణను, పరిశుద్ధపరచబడిన వారిలో స్వాస్థ్యమును పొందునట్లు వారి కన్నులు తెరువుము దేవా! అపొస్తలుల కార్యములు 26:18

**పాఠశాల యొక్క అవసరతలు**

1. మీ పాఠశాలలో ఆత్మీయ ఉజ్జీవము కొరకు మరియు ఆధ్యాత్మిక మేల్కొలుపు కొరకు ప్రార్థించండి.
2. మీ పాఠశాలలో టీచర్లు మరియు విద్యార్థుల యొక్క క్షేమము కొరకు ప్రార్థించండి.
3. మీ పాఠశాలలోని ఇతర ప్రార్థనావసరతల కొరకు ప్రార్థించండి.

Moms in Prayer INTERNATIONAL™
మామ్స్ ఇన్ ప్రేయర్

**ప్రార్థించే తల్లుల ప్రార్థనావసరతలు**

1. ప్రపంచములో ఉన్న ప్రతి పాఠశాల ప్రార్థన చేత కప్పబడాలి మరియు ప్రార్థించే గుంపులు నిలకడగా ఉండాలి అని ప్రార్థించండి.
2. ఈ పరిచర్య దేవుని కాపుదలలో వుండునట్లు మరియు పవిత్రతతోను, ఐక్యతతోను ఉండునట్లు ప్రార్థించండి.
3. ఈ పరిచర్యలో అనేకమైన ప్రార్థించే గుంపులను సన్నద్ధము చేయడానికి, అనేక దేశాలకు ఈ పరిచర్య చేరుటకు మరెంతో మంది దాతలు ఈ పరిచర్యలో పాలిభాగస్తులవుటకు ప్రార్థించండి.

**ప్రార్థనా సహవాసములో మనము ప్రార్థించే ప్రతి అంశము ఈ సహవాసములోనే గుప్తంగా ఉంటుంది.**